శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

- స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనలో జిల్లాలో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లు తయారు
- అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి నారాయణ
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

అంగరంగ వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 15, ప్రభాతవార్త స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు.ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్పి ఛైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కాలుష్య కాలుష్య నియంత్రణ మండి ఛైర్మన్ పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందిస్తూ, శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా మన ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను మంత్రి తన సందేశం ద్వారా ప్రజలకు వివరించారు. వ్యవసాయశాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఒక లక్షా 35వేల ఎకరముల పంటలు సాగుచేసినట్లు చెప్పారు. పిఎం కిసాన్ పథకం కింద అర్హులైన ఒక లక్షా 68వేల మంది రైతు కుటుంబాలకు 2వేల రూపాయల చొప్పున, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక లక్షా 96వేల రైతు కుటుంబాలకు 132 కోట్ల రూపాయలను అందించినట్లు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 1454మంది రైతులకు 6.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను 2.83 కోట్ల సబ్సిడీతో అందించినట్లు చెప్పారు. 80శాతం సబ్సిడీతో 33 వ్యవసాయ డ్రోన్‌లను సరఫరా చేసినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ ఉద్యానవన, బిందు తుంపర్ల సేద్యం, సహకార శాఖల్లో ఘణనీమైన ప్రగతి సాధించినట్లు చెప్పారు. జలవనరులశాఖ ప్రగతిని మంత్రి వివరిస్తూ 78 టిఎంసిల నిల్వ సామర్థం గల సోమశిల రిజర్వాయరు కింద 2025 26 ఖరీఫ్ పంటకు 40.44 టిఎంసిల నీటి వినియోగంతో 3 లక్షల 64వేల ఎకరముల ఆయకట్టుకు సాగునీరు, కండలేరు జలాశయం నుంచి 16 టిఎంసిల నీటివినియోగంతో 1.60లక్షల ఎకరముల ఆయకట్టుకు జిల్లాలో సాగునీరు అందించేందుకు నిర్ణయించిన ట్లు చెప్పారు. మెట్టప్రాంత వరప్రసాదిని అయిన ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్, ఆనంసంజీవ రెడ్డి సోమశిల ఎత్తిపోతల పథకం పనులు జరుగు చున్నవని చెపారు. సోమశిల ప్రాజెక్టు మరమ్మ తుల కోసం 3.87కోట్లు మంజూరై టెండరు దశలో వున్నట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 30వేల మందికి ప్రత్యేక్షంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృ ద్ధిశాఖ, మెప్మా, నెల్లూరు నగరపాలకసంస్థ, వైద్యా రోగ్యశాఖ, గృహనిర్మాణశాఖ తదితర శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని మంత్రి వివరించారు.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, డ్వామా, నెల్లూరు నగరపాలక సంస్థ, గృహనిర్మాణశాఖ, జిల్లావైద్యా రోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయశాఖ, జిల్లా అగ్నిమాపకశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, రోడ్లు, భవనములశాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యాశాఖ శకటానికి ప్రథమ స్థానం విద్యా వ్యవస్థలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలుపుతూ చక్కగా ప్రదర్శించిన విద్యాశాఖ, సమగ్ర శిక్ష శాఖకు ప్రథమస్థానం, నెల్లూరు నగరపాలకసంస్థకు ద్వితీయస్థానం, వ్యవసాయ అనుబంధశాఖలకు తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలను అందజేశారు.

దేశభక్తి ఉప్పొంగేలా సాంస్కృతిక ప్రదర్శనలు

పోలీసు కవాతు మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి ఉప్పొంగేలా సాగాయి. కోవూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్, నెల్లూరు ఎస్ఆర్‌కె నెక్స్ట్ జనరేషన్ హైస్కూల్, కావలి ఛాటెబల్ వెల్ఫేర్ విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గర్వంతో కొనియాడుతూ కోవూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన 70 మంది విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శన చూపరుల చేత ఔరా అనిపించింది. అలాగే జయహో జయహో అంటూ త్రివర్ణ పతాకాలను రెపరెపలాడిస్తూ ప్రతిఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని కలిగించిన కావలి ఛాటెబల్ వెల్ఫేర్ విద్యార్థినిల ప్రదర్శన, ఎస్ఆర్‌కె స్కూల్ విద్యార్థుల హమ్ ఇండియావాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నారు. మన దేశ గొప్పతనాన్ని చాటాయి. విద్యార్థిని,విద్యార్థులందరికీ మెమెంటోలను అందించి అభినందించారు.

స్టాళ్లను సందర్శించిన మంత్రి, కలెక్టర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీ శాఖ, ఐసిడిఎస్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మెప్మా, పాఠశాల విద్య, వైద్యారోగ్యశాఖ, పోలీసు, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించేలా ఏర్పాటుచేసిన స్టాళ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు మంత్రి, కలెక్టర్‌కు వివరించారు.

మాజీ సైనికుల భూ పట్టాల పంపిణీ

దేశ రక్షణ కోసం పనిచేసిన మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. 55మంది మాజీ సైనికులకు 180 ఎకరాల భూములకు సంబంధించి అసైన్‌మెంటు పట్టాలను అందించారు.

చిరు వ్యాపారులకు షెల్టర్లు పంపిణీ చేసిన డిఆర్‌డిఎ

డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పది మంది చిరు వ్యాపారులకు 5 లక్షల విలువ చేసే వ్యాపారానికి అనువైన షెల్టర్లను పంపిణీ చేసారు. ఒక్కొక్క షెల్టర్ విలువ 50వేలు. అలాగే ఐటిడిఎ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందించారు.

విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభచూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లాస్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

జనహిత వాత్సల్య సంస్థకు విపిఆర్ దంపతుల 5 లక్షల విరాళం

- రూ.5 లక్షల చెక్కును అందించిన వేమిరెడ్డి దంపతులు
- గత 37 ఏళ్లుగా సంస్థకు వెన్నుదన్నుగా నిలుస్తూ సహాయసహకారాలు

నెల్లూరు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు సిటీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు తమ గొప్ప మనసును మరోసారి చాటుకున్నారు. నిరాధార బాల బాలికలు, వృద్ధులు, నిరుపేదలకు అండదండలు అందించే నెల్లూరులోని జనహిత వాత్సల్య సేవా సంస్థకు 5 లక్షల ఆర్థిక సహాయం అందించి తమ ఉదారతను, గొప్ప మనసు చాటుకున్నారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులోని ఎంపీ నివాసంలో సంస్థ కార్యదర్శి జీవీ సాంబశివరావుకి చెక్కు అందించారు. ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా వాత్సల్య సేవా సంస్థకు వేమిరెడ్డి దంపతులు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని విధాలా అండదండలు అందిస్తున్నారని చెప్పారు. ఏటా ఆగస్టు నెలలో సంస్థ నిర్వహణ కోసం 5 లక్షలు అందిస్తున్నారని చెప్పారు. దళిత విద్యార్థులకు వాత్సల్య విద్యా సంస్థ ద్వారా ఉచిత విద్యను అందించడం సంతోషంగా ఉంటుందన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా.. సంస్థలోని నిరాధార బాలబాలికలు, వృద్ధులు, నిరుపేదల బాగోగులు నిరంతరం పర్యవేక్షిస్తుంటారని వివరించారు. మంచి నీటి సదుపాయం వంటి ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులకు సంస్థ కార్యదర్శి సాంబశివరావు, గిరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కావలి కనకపట్టణంగా మారుతుంది

నెల్లూరు ఎంపి వేమిరెడ్డి

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త కావలి ప్రాంతం కనకపట్టణంగా మారబోతుందని, అనేక కార్యక్రమాలతో అభివృద్ధి దిశగా సాగుతుందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని ఎన్‌హెచ్-167బిజిలో భాగంగా ట్రంకురోడ్డు విస్తరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ నిధులు 17 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపి వేమిరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కావలి పట్టణం చాలా అభివృద్ధి చెందుతోందన్నారు. అభివృద్ధికి సమాంతరంగా రహదారులు విస్తరించాల్సిన అవసరం వుందన్నారు. కావలి పట్టణంలో ట్రాఫిక్ విపరీతంగా వున్న నేపధ్యంలో ఎమ్మెల్యే కృష్ణారెడ్డి సమస్యను తన దృష్టికి తెచ్చిన వెంటనే కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరిని కలిసి నిధులు కోరామన్నారు. అడిగిన వెంటనే ఆయన స్పందించి 17.06 కోట్లు విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి ఎంపి వేమిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి అనుకున్నది సాధించేంత వరకు నిద్రపోడని చెప్పారు. కావలి ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. ఇప్పటికే కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభించారన్నారు. కావలి పట్టణాన్ని అభివృద్ధి చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేత గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, కావలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జనసేన నాయకులు గుడిహారిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 15, ప్రభాతవార్త 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జాతిపిత విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్‌వో హుస్సేన్ సాహెబ్, పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు కలెక్టర్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయకుమార్, డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి, డిసివో గుర్రప్ప, సమాచార పౌరసంబంధాల అధికారి ఎ.శివశంకర్‌రావు, పౌర సరఫరాలశాఖ అధికారి విజయ్‌కుమార్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేటి స్వాతంత్రం

మేయర్ పొట్లూరి స్రవంతి

నెల్లూరు కార్పొరేషన, ఆగస్టు 15, ప్రభాతవార్త : ఎందరో మహానుభావుల త్యాగాల ఫలాన్ని స్వాతంత్రం రూపంలో నేడు మనం అనుభవిస్తున్నామని, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిఒక్కరూ బాధ్యత వహించాలని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి పేర్కొన్నారు. 79 వ స్వతంత్ర దినోత్సవాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉదయం నిర్వహించారు. ముందుగా కమిషనర్ వై.ఓ నందన్ తో కలిసి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి మేయర్ నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను మేయర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో నగర పాలక సంస్థ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె సూచించారు. ప్రజలంతా తమ కర్తవ్యాలను క్రమశిక్షణగా నిర్వహిస్తే దేశం సుభిక్షంగా మారుతుందని మేయర్ తెలిపారు. అనంతరం కమిషనర్ వై.ఓ నందన్ మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొన్న మహనీయుల జీవితాలను యువత ఆదర్శంగా తీసుకుని, భారతావని అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. వేడుకలలో భాగంగా మున్సిపల్ పాఠశాలల ఎన్.సి.సి విద్యార్థులు ప్రదర్శించిన కవాతు, డ్రిల్, బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను మేయర్, కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సత్తార్, రామకృష్ణ,నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, మున్సిపల్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల్లూరులో అట్టహాసంగా స్త్రీ శక్తి పథకం ప్రారంభం

- లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ
- జెండా ఊపి మహిళలకు ఉచిత బస్సుల ప్రయాణాన్ని ప్రారంభించిన మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి
- పంద్రాగస్టు నాడు సూపర్ సిక్స్ లో మరో హామీ నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- నెల్లూరు జిల్లాలో 492 ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ఉచిత ప్రయాణంతోపాటు
- మహిళల రక్షణ కోసం బస్సుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు
- గత ప్రభుత్వ నివాహకంతో రాష్టం అప్పుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన మాటకి కట్టుబడి పని చేస్తున్నాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సుపరిపాలనతో రాష్ట్రానికి మళ్లీ మంచి రోజులు
- ఉచిత బస్సులు ప్రారంభించిన మంత్రి నారాయణ కు బ్రహ్మరథం పట్టిన నెల్లూరు నగరవాసులు, మహిళలు

నెల్లూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త-విద్య : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగున ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షద్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యుటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్ లో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించిన 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు సంక్షేమం అందించే ప్రక్రియలో వెనుకాడేది లేదన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రివర్యులు లోకేష్ నాయకత్వంలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకోసమే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని మంత్రి తెలిపారు

పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు. సంక్షేమంతో పాటు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలసి రాష్ట్రానికి మేలు చేసే

వివిధ పథకాలను అందించవలసిందిగా కోరుతుంటారని తెలిపారు.

నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

మాట్లాడుతూ ఈరోజు మహిళలకు పండుగ రోజన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మహిళలు హారతులు పడుతున్నారని తెలిపారు.

ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ

మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఆత్మాభిమానం కోసం స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం అమలులో ఇతర రాష్ట్రాలలో వచ్చిన ఇబ్బందులను పరిశీలించి, వాటిని అధిగమించి రాష్ట్రంలో అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లా కలెక్టర్ ఆనంద్,జాయింట్ కలెక్టర్ కార్తీక్, కార్పొరేషన్ కమిషనర్ నందన్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యుటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ అనూరాధ ,మాజీ మేయర్ భానుశ్రీ ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు ,తెలుగు మహిళలు పాల్గొన్నారు .

స్త్రీశక్తి పథకం మహిళల పాలిట వరం : ఎమ్మెల్యే

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త సూపర్ సిక్స్‌లో 90 శాతం పథకాలు అమలు చేశాం, మహిళా సాధికారతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఆర్టీసి బస్సుకు పచ్చ జెండా ఊపి స్త్రీశక్తి పథకం ప్రారంబించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కానుకగా యిచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. బుచ్చిరెడ్డిపాలెం నుండి జొన్నవాడకు వెళ్ళే ఆర్టిసి బస్సుకు పచ్చ జెండా ఊపి స్త్రీశక్తి పథకాన్ని ఆమె లాంచనంగా ప్రారంభించారు. మహిళా ప్రయాణికులతో కలిసి ఆమె జొన్నవాడ వరకు బస్సులో ప్రయాణించారు. జోన్నవాడకు చేరుకున్న ఎమ్మేల్యే ప్రశాంతిరెడ్డికి అలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతు స్త్రీ శక్తి పథకం మహిళల పాలిట వరం లాంటిదన్నారు. సూపర్ సిక్స్ హామిలలో 90 శాతం పథకాలు అమలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ప్రతి పథకంలోను ఎక్కువ శాతం మహిళలే లబ్ది పొందారన్నారు. పేదలకు అండగా నిలిచే ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం

మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ,వైస్ చైర్మన్ పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు

తాళ్ళ వైష్ణవి, కత్తి శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

79వ ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విడవలూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త: 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి మాట్లాడుతూ సన్నద్ధమైన రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన సందేశం మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే. దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలి కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాసిల్దార్‌లు, ఆర్ఐలు, మండల సర్వేలు పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎంతోమంది ప్రజలు క్షేమంగా ఉండాలని మహనీయులు ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి స్వతంత్రం తీసుకొని వచ్చారని తెలియజేశారు. అనంతరం జాతీయ జెండా ఎగరవేశారు. అదేవిధంగా ఎంపీడీవో కూడా జరిపినట్లు ఎంపీడీవో సుబ్బారావు తెలిపారు.

కోవూరులో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

కోవూరు , ఆగస్టు 15 ప్రభాతవార్త : కోవూరు మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించుకొన్నారు. తహసీల్థారు కార్యాలయంలో తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సాధనకు కృషి చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. సర్కిల్ కార్యాలయంలో కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ కార్యాలయంలో డీఈ మోహన్‌రావు, ఆర్‌డబ్లూఎస్ కార్యాలయంలో డీఈ శ్రీనివాసులు ,వ్యవసాయాశాఖ కార్యాలయంలో ఏడీ అనిత, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్ శ్రీనివాసులు, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ కిషోర్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో-2 వై. చెంచలక్ష్మమ్మ, కోవూరులోని సామాజిర ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతిగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ టి. పార్వతి మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : స్వాతంత్ర్య సముపార్జనకు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా చొరవ చూపిన మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పి. చైతన్య తెలిపారు. కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ మేజిస్ట్రేట్ ఐ.కృష్ణయ్య, ఉన్నారు. అంతకముందు న్యాయమూర్తి జెండాను ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సునీల్‌కుమార్, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

జడ్పీటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు : వైసిపి నాయకులు

ఆత్మకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త : అధికార కూటమి పార్టీ పులివెందుల , ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించాల్సిన ఎన్నికల కమీషన్, శాంతిభద్రతలు కాపాడాల్సిన పోలీసులు, నిస్పక్షపాతంగా వ్యవహరించాల్సిన పోలింగ్ సిబ్బంది అధికార పార్టీతో కుమ్మక్కయ్యారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఆత్మకూరు పట్టణంలోని మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిక్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల్లో చేసిన వెబ్ క్యాస్టింగ్ , పోలింగ్‌బూత్‌ల బయట సిసి పుటేజీని ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకొనకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన వీడియోలు, ఫోటోల సాక్షిగా నే జమ్మలమడుగు, కమలాపురం, ప్రొద్దుటూరు ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు దొంగ ఓట్లు వేస్తూ పట్టుబడ్డారని, వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అన్ని ఆధారాలతో తెలియజేసినా ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్నారు. పులివెందులలో ప్రజాస్వామ్యం వర్ధిల్లిందంటూ మంత్రి లోకేష్ చేసిన ట్వీట్ వీడియోలోనే దొంగ ఓటర్లున్నారని, పోలింగ్‌బూత్‌లో పరిశీలన చేస్తుండగా కలెక్టర్ విడుదల చేసిన బూత్‌లోనే దొంగ ఓటర్లు ఉన్నారంటే ఎన్నికలు ఏరకంగా జరిగాయో అందరికి తెలుసన్నారు. కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్ ఎద్దేవా చేస్తూ మాట్లాడారని ఇంకా మేం ఉండబట్టే తలలు పగిలాయి లేదంటే తలలు తెగివడేవి అని అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడారని అంటే తలలు పగిలేవరకు వారిని అనుమతించి తలకాయలు తెగి పడకఉండా జాగ్రత్త వహించారని అనుకోవాల్సి వస్తోందన్నారు. వైఎస్ఆర్‌సిపి ఏజెంట్లను రాన్వికుండా కనీసం వైఎస్ఆర్‌సిపి తరపున పోటీ చేసిన అభ్యర్థులు కూడా ఓట్లేయనివ్వకుండా తీవ్ర అక్రమాలకు పాల్పడ్డారని , అలాంటి ఎన్నికల్లో గెలిచామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఇలాంటి ఎన్నికను నిర్వహించకుండానే మీరే గెలిచారనుకుంటే సరిపోయేది కదా అన్నారు. ఇలా అప్రజాస్వామికంగా నిర్వహించిన పలివెందుల , ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికలను రద్దు చేసి కేంద్ర బలగాల ఆధ్వర్యంలో తిరిగి ఎన్నికలు నిర్వహించాలని వైఎస్ఆర్‌సిపి కోరుతుందన్నారు.

నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయం

కోవూరు ఆగను15ప్రభాతవార్త : విద్యా భివృద్ధికి తనవంతుగా కృషి చేస్తూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహులురెడ్డి సేవలు ఆదర్శనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. శ్రీహరి పేర్కొన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ఇటీవల 10వ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు 10 వేలు చొప్పున 40 వేలు నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో చదువే కీలకమని, ప్రతి ఒక్కరూ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చక్కగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.గత సంవత్సరాలుగా వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి ఇటువంటి విద్యార్థులను ప్రోత్సహించే పారితోషకాలను అందజేస్తూనే ఉన్నారన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతిలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఎస్‌కే ఆసిమ్ 563, పి. సిద్ధిక్ 559, జె. నవదీప్ 559, ఆర్. ప్రశాంత్ 545 లకు ఈ నగదు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాల విద్యాకమిటీ ఆధ్వర్యంలో నరసింహులురెడ్డిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు నృత్య రూపకాలు అందరినీ అలరింపజేశాయి. ఈ కార్యక్రమంలో , పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సునీల్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమాజాభివృద్ధిలో చదువే కీలకం

కోవూరు ఆగను15ప్రభాతవార్త : సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే చదువే కీలకమని కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనా థమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో ఆగస్టు 15వ తేది శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా 5,6,7,8,9,10 తరగతు ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 6 మంది విద్యార్థులకు కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి సవథకం కింద 30 వేలు ఉపకార వేతనం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా 5వ తరగతిలో జి. నవీన, 6వ తరగతిలో ఈ. సుచిత్ర, 7వ తరగతిలో ఈ. లిఖిత, 8వ తరగతిలో బి. అభిత, 9వ తరగతిలో జి. లాస్య, పవత తరగతిలో బి. శ్రీవిద్య మొత్తం నగదును వారి వారి ఖాతాల్లో జమ చేసి బ్యాంక్ పాస్‌బుక్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోఫియా కిరణ్మయి, విద్యా కమిటీ చైర్మన్ హసీనా, ఉపాధ్యాయురాలు గీతామాధురి, విద్యా కమిటీ సభ్యులు ఉన్నారుఈ సందర్భంగా ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

మహనీయులు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహానీయులు పోరాటాలు ప్రాణ్యా త్యాగాలు చేశారని అటువంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ ఆదర్శం అవాల్సిన ప్రజాప్రతినిధుల్లో కొందరి వలన పార్లమెంటరీ వ్యవస్థకు కళంకం వస్తుందన్నారు. ఉన్నత పదవుల్లో ఉండేవారు అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబుల నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మురళీకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, విజయ్, శివకుమార్, నిరంజన్‌రెడ్డి, మహమ్మద్, జమీర్, భగవాన్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

కోవూరు సీడీపీవోగా టి. శారద బాధ్యతల స్వీకరణ

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు నూతన సీడీపీవోగా కావలి ఏసీడీపీవోగా పనిచేస్తున్న టి. శారద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెను ప్రాజెక్టు పరిధిలోని సూపర్‌వైజర్లు స్వాగతం పలికి అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఉమా, పద్మావతి, నిర్మల, కోటేశ్వరి, సుమిత్ర, సురేఖ, నాగభూషణమ్మ, తదితరులు ఉన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 15, ప్రభాతవార్త : నెల్లూరులోని ఆర్డీవో కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్డీవో ఎన్ఎస్ అనూష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఎన్ఎస్ అనూష తన కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరంలో పాల్గొని పోరాడిన త్యాగధనుల కృషిని సిబ్బందికి వివరించారు. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 15, ప్రభాతవార్త : నెల్లూరులోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టేందుకు విశేష కృషి చేసిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంశీధర్‌రెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, ఇతర అనుబంధ పార్టీ ప్రముఖులు, మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గీతాంజలిలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగ ఫలితం ద్వారా లభించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాద్యత యువతపై ఉందన్నారు. కుల మత ప్రాంతీయ భాష విభేదాలకు అతీతంగా యువత దేశాన్ని అగ్రపథంలో నడిపించాలని పిలుపునిచ్చారు. పెహల్గామ్ టెరరిస్ట్ అటాక్ అనంతరం భారతదేశం యొక్క శక్తి మరోసారి ప్రపంచ దేశాలకు చూపించిందన్నారు. అంతకుముందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్ఎన్ కుమార్, కళాశాల అసిస్టెంట్ పీడీ అనిల్‌కుమార్, ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

రవి ఉన్నత పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలు

విజమూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : విజమూరులోని రవి ఉన్నత పాఠశాలలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. పాఠశాల యాజమాన్యం జి.శ్రీనివాసులు మహేష్‌లు జెండాను ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు దాదాపు 200 సంవత్సరాల పైగా భారతదేశం బానిసత్వాన్ని అనుభవించిందని బానిస శృంఖలాల నుండి విముక్తి చేయడం కోసం స్వాతంత్ర్య ఉద్యమ పోరాట నాయకులు నడుం బిగించి ముందుకు కదిలారని అన్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాలలో భారతదేశపు పఠనం అందంగా తీర్చిదిద్దారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు పెంచలయ్య, మోహన్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వేపల్లిని అన్ని రంగాల్లో అభ్రివృద్ధి చేస్తాం

వెంకట చలం,ఆగష్టు 15,ప్రభాత వార్త:వెంకటాచలంలోని జెడ్పీ హైస్కూలు, పీఏసీఎస్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రంలో కంపెనీ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభిం చిన సోమిరెడ్డి సర్వేపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి పాదములో నడిపించేందుకు నిరంతరం కృషి చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెంకటాచలంలోని జెడ్పీ హైస్కూలు, పీఏసీఎస్ కార్యాలయం, సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిసామాజిక ఆరోగ్య కేంద్రంలో ళీనిలి కంపెనీ ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును ప్రారంభించిన సోమిరెడ్డికాసా సుబ్బారావు, చతుర్వేదుల వెంకటకృష్ణయ్య , గూడూరు శేషారెడ్డి, ఏసీ సుబ్బారెడ్డి, ఇస్కా చెంచయ్య, సోమిరెడ్డి ఆదినారాయణ రెడ్డి తదితరులు స్వాతంత్ర్య పోరాటంలో మరుగ్గా పాల్గొనడం మనందరికి గర్వకారణం 2047 సంవత్సరంలో 100వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోబోతున్నాం.దేశం, రాష్ట్రం అభివృద్ధి విషయంలో 2047కి లక్ష్యాలను నిర్దేశించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారు అభివృద్ధి విషయంలో మనందరం కూడా అంకితభావంతో భాగస్వాములం కావల్సిన అవసరం ఉంది.ఆపరేషన్ థియేటర్ తో పాటు వెంటిలేటర్, జనరేటర్, వాషింగ్ మెషీన్, ఆరు కంప్యూటర్లు, రెండు ఏసీలు, ఐదు ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్ తదితర 22 పరికరాల కోసం రూ.52 లక్షలు ఖర్చు చేశారు రోగులు వేచివుండేందుకు ఆస్పత్రి కమిటీ సభ్యురాలు శ్రీనితారెడ్డి కుర్చీలు ఏర్పాటు చేశారు.పొదలకూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ సెంట్ కార్ప్ అనేక వసతులు కల్పించింది మొత్తంగా సర్వేపల్లి నియోజకవర్గంలోని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల కోసం రూ.1.95 కోట్లు ఖర్చుపెడుతున్న కంపెనీకి ధన్యవాదములు తెలియజేస్తున్నాను ఆస్పత్రుల్లో ఇంకా పలు అవసరాలు ఉన్నాయని నా దృష్టికి తెచ్చారు..ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాగత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా వ్యవహరించిన వ్యక్తి ఈ సమస్యల పరిష్కారానికి చొరవచూపకపోవడం దురదృష్టకరంఈ కార్యక్రమం లో పీఏసీఎస్ చరిమం రాధాకృష్ణ నాయుడు,మాదాల అధ్యక్షులు రాధా కృష్ణ రెడ్డి మందలోమ్ లోని టీడీపీ నాయులు ,కార్యకర్తలు పాల్గొన్నారు

శ్రీసుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వింజమూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : వింజమూరులోని శ్రీ సుబ్రహ్మణ్య ఎడ్యుకేషనల్ అకాడమీ నవోదయ ఎంసెట్ సైనిక్ శిక్షణ) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను అకాడమీ డైరక్టర్ బీఎస్ రాజు ఎగురవేసి వందన సమర్పణ గావించారు. అనంతరం అకాడమీ విద్యార్థులచే జాతీయ జెండాలు చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మన భారతదేశం సుమారు 200 సంవత్సరాల పైగా పరాయి పాలనలో ఉందని వారి బాధలు కష్టాలు భరించలేక మన దేశాన్ని బ్రిటీష్ వారి నుండి విడిపించేందుకు నాయకులు అనేక ఉద్యమాలు చేశారు వారి ఉద్యమ ఫలితంగా అనేక కష్టాలను అనుభవించి జైలుకు వెళ్లారన్నారు. గాంధీజీ అహింసా సిద్దాంతాన్ని సాగించి బ్రిటీష్ వారిని గడగడలాడించారన్నారు. సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవి, బోధన సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చేజర్ల ఆగస్టు 15 ప్రభాతవార్త మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు పూర్తయిందని తెలిపారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నూతన శకం ఆరంభమైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. సూపర్ సిక్స్ లో భాగంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళలకు శ్రీ శక్తి పథకం అమలు చేస్తున్నారన్నారు. మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఫ్రీగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించారన్నారు. మహిళలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేజర్ల మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి పెంచల రెడ్డి రావి లక్ష్మీ మ్మ నర్సారెడ్డి ఆర్యవైశ్య సంఘ నాయకులు దేవతి రమేష్ బాబు దేవతి సుబ్బారావు బాబు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కరుణామయిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రాపూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : మండలంలోని రాపూరు, గోనుపల్లి గ్రామాలలో వున్న శ్రీ కరుణామయి ఉచిత విద్యాలయాలలో శుక్రవారం భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోనుపల్లిలోని కరుణామయి విద్యాలయంలో ప్రధానోపాధ్యాయుడు మాస్తాన్ రావు జాతియ జెండా ఎగురవేసి వందనం సమర్పించారు. రాపూరులోని కరుణామయి విద్యాలయంలో పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట రాముడు జాతియ జెండాను ఎగుర వేశారు. అనంతరం జాతియ జెండాకు వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమరయోధులు వారి ప్రాణాలను లెక్క చేయక దేశం కోసం అనేక విధాల పోరాటాలు చేసి 1947 ఆగష్టు 15న మనకు స్వాతంత్రం సాధించారన్నారు. అటువంటి దేశభక్తుల త్యాగాన్ని గుర్తు చేసుకోని ప్రతి ఒక్కరు దేశం పట్ల ప్రేమ, అభిమానాలు కలిగి వుండాలని కోరారు. పెంచలకోనలోని మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమ వ్యవస్థాపకురాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి ఈ ప్రాంతంలో పేదల కోసం ఉచిత విద్యాలయాలను స్థాపించి ఉచితంగా విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. కరుణామయి పాఠశాలలకు కరస్పాండెంట్‌గా వున్న కీ.శే పులిపాటి రేవతమ్మ ఈ పాఠశాలలో వసతులు ఏర్పాటుకు, విద్యార్థులకు అందించిన సేవలు ఎనలేనివని తెలిపారు. ప్రస్తుత పాఠశాలల కరస్పాండెంట్ పులిపాటి భరత్ సైతం ఆదే కోవలో ప్రయాణిస్తూ విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు తోడ్పాడు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి వారి సేవలను వినియోగించుకోని మంచి పలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలవురు విద్యార్థినీ, విద్యార్థులు పలు రకాలైన దేశ భక్తి గీతాలు ఆలపించడంతో పాటు, దేశ పాటలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మేరిగ ఆనంద్ రావుకు నివాళులర్పించిన నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి

రాపూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుడు మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనంద్ రావు(89),కు వెంకటగిరి నియోజకవర్గం వైయస్సార్‌సిపి ఇన్‌చార్జ్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి శుక్రవారం నివాళులర్పించారు. రాపూరులోని మేరిగ మురళీధర్ నివాసానికి వచ్చిన నేదురుమల్లి ఆయన తండ్రి ఆనంద్ రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మురళీధర్‌ను వారి కుటుంభసభ్యులను పరమార్శించి సంతాపం తెలిపారు. సూళ్ళూరుపేట మాజీ ఎమ్మెల్యే కలివేటి సంజీవయ్య, వైసిపి నాయకులు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, నెల్లూరు జిల్లా వైసిపి ప్రదానకార్యదర్శి, కార్యనిర్వాహక కార్యదర్శిలు పాపకన్ను మధుసూధన్ రెడ్డి, దండోలు నారాయణ రెడ్డి, రాపూరు మండల వైసిపి కన్వినర్ బోడ్డు మధుసూధన్ రెడ్డి, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి, రాపూరు ఉప సర్పంచ్ బత్తిన పట్టాభి రామి రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ కార్యదర్శి, వెంకటగిరి నియోజకవర్గం డాక్టర్ సెల్ ఆధ్యక్షుడు డాక్టర్ ఖాధర్ భాషా, దక్కిలి మండల వైసిపి ఆద్యక్షుడు చింతల శ్రీనివాసుల రెడ్డి, గూడూరు నియోజకవర్గానికి చెందిన పలువరు వైసిపి నేతలు, రాపూరు మండలానికి చెందిన పలువరు వైసిపి నాయకులు మేరిగా ఆనందరావు భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి, మురళీధర్ ను పరమార్శించారు.

మహిళలు స్త్రీ శక్తిపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాపూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్

79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చే ప్రశంసలు అందుకున్న ప్రవేటు పాఠశాలల విద్యార్థులు

ప్రవేటు పాఠశాలలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.
ప్రవేటు పాఠశాల విద్యార్థులందరు డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డిప్రశాంతిరెడ్డి మన్ననలు పొందారు.

బుచ్చిరెడ్డిపాళెంలోని ప్రవేటు పాఠశాలలో79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహించారు.

రైన్‌బో ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : రైన్‌బో ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో 79 వ స్వాత ంత్ర దినోత్సో వ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ చిట్టిబాబు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి వివరించారు.అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంపీణి చేశారు.

బుచ్చిరెడ్డిపాళెం గ్లోబల్‌స్కూల్‌లో 79 వ స్వాతంత్ర్య దినత్సోవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడా ప్రాంగణంలో కరస్పాండెంట్ గౌస్‌యామగ్దూమ్,ప్రిన్సిఫల్ జెండా వందనం చేశారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాల గురించి వివరించారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు భారతదేశం పటం అత్యంత చక్కగా తీర్చిదిద్దారు ఇది చూపరులను ఆకట్టుకుంది.

శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో

శ్రీవివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 79 స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రామసుబ్బారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.అమరవీరుల త్యాగ ఫలాల గురించి వివరించారు.విద్యార్థులు చేసినత్యాలు,ప్రత్యేక విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి , ప్రధానోపాధ్యాయులు హన్విత, సుజాతమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విశ్వభారతీ స్కూల్‌లో

విశ్వభారతీ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో 79వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు.చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో

శ్రీగోపాలకృష్ణయ్య ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో 79 స్వాతంత్రదినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు.కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.స్వాతంత్ర సమరయోధుల త్యాగాల గురించి కొనియాడారు. విద్యార్థులు దేశభక్తి గీతాలు ఆలపించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపీణి చేశారు.

ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో

ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ మువ్వన్నెల జెండా ను ఎగురవేశారు.విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.దేశభక్తి గీతాలు ఆలపించారు.విద్యార్థులకు మిఠాయిలు పంపీణి చేశారు.

ఎక్స్‌లెన్స్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో

ఎక్స్‌లెన్స్ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కరస్పాండెంట్ అయిబ్‌ఖాన్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులకు స్వాతంత్ర సమరయోధుల గురించివి వరించారు . విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు మిఠాయిలు పంపీణి చేశారు.

శ్రీనేతాజి పబ్లిక్ స్కూల్‌లో

శ్రీనేతాజి పబ్లిక్ స్కూల్‌లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనేంగా నిర్వహించారు.మువ్వన్నెల జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోదుల గురించి విద్యార్థులకు వివరించారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు ప్రతి విద్యార్థి దేశాభివృద్ధికి తోడ్పడాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

కావలి రాజకీయాల్లో కురువృద్దుడు మస్తాన్‌బాయ్

కావలి, ఆగస్టు 15 ప్రభాతవార్త : కావలి రాజకీయ చరిత్రలో అత్యంత కురువృద్దుడు మాజీ కౌన్సిలర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్‌బాయ్ అని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్ 90వ జన్మదిన వేడుకలు కావలి పట్టణంలోని యంహెచ్‌బి షాదీ మంజిల్‌లో నిర్వహించారు. మస్తాన్‌ను, ఆయన సతీమణిని దుశ్శాలువలతో, పూలమాలలతో పలువురు ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో గతంలో ఎమ్మెల్యేలుగా వున్న గొట్టిపాటి సుబ్బులునాయుడు, గొట్టిపాటి కొండపనాయుడు, కలికి యానాదిరెడ్డి నుండి నేటి శాసనసభ్యులైన నా వరకు అన్ని రకాల నాయకులను, రాజకీయాలను చూసిన ఏకైక వ్యక్తి మస్తాన్‌బాయ్ అని తెలిపారు. ఆయనను చూసి మనమందరం ఎంతో నేర్చుకోవాలన్నారు. మస్తాన్ కౌన్సిలర్‌గా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించి కమ్యూనిస్టు భావజాలంతో వుంటూ పత్రికా రంగంలో దిగి నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో వుంటూ సేవ చేస్తున్నారన్నారు. ఎంతో మంది పార్టీలు మారినా తన నమ్మిన సిద్ధాంతం కోసం ప్రతి రోజు 10 నుండి 12 కిలోమీటరు వరకు నడుస్తూ తనకున్న చాణుక్యతను అందరిని ఆకట్టుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. రానున్న రోజుల్లో ఆయన మరెన్నో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు, పోతుగంటి అలేఖ్య, టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పోట్లూరు శ్రీనివాసులు, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ సర్దార్ కిర్మాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియాబేగం, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ రహీం, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షులు అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిరుపేదలకు న్యాయ సేవలు అందించండి

– ఎంపి వేమిరెడ్డి

నెల్లూరు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త : నిరుపేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేలా ఎమ్మార్ లా అసోసియేట్స్ పని చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని లెక్చరర్ కాలనీలో అడ్వొకేట్స్ నూకరాజు మదన్ కుమార్, కాకు మురళి, శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎమ్మార్ లా అసోసియేట్స్ కార్యాలయాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా పరిధిలో ఒక మంచి లీగల్ సర్వీసు సంస్థను తీసుకువచ్చారన్నారు. నేటి సమాజంలో పేదలకు న్యాయం దొరకడం కష్టంగా ఉందని, అలాంటిది ఈ సంస్థ ఆ ఖాళీని భర్తీ చేస్తుందని చెప్పారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయాలని మొరాలిటీ, రియాలిటీతో న్యాయ సలహాలు ఇచ్చేందుకు సంస్థ పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ శుభాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివ్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, టిడిపి నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి చక్రి, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ యువకుడి మృతి

పొదలకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త : పొదలకూరు మండలం మరుపూరు సమీపంలో శుక్రవారం రెండు కార్లు ఢీకొన్న సంఘటనలో ఒక యువకుడు మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి. నెల్లూరు నుంచి పొదలకూరు వెళుతున్న కారును, పొదలకూరు నుంచి నెల్లూరు వైపు వస్తున్న మరొక కారు ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొదలకూరు పట్టణం అయ్యప్ప నగర్‌కు చెందిన బాలు అనే యువకుడు కారులో నెల్లూరుకు వెళ్లి తిరిగి వస్తుండగా, డక్కిలి నుండి నెల్లూరుకు వెళ్తున్న మరో కారు మరుపూరు సమీపంలో ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలు అనే యువకుడికి తీవ్రగాయాలు కావడంతో హుటాహుటిన నెల్లూరు వైద్యశాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.మరొక కారు డ్రైవర్ కు తీవ్రగాయాలయ్యాయి. రెండు కాళ్లు విరిగినట్లు సమాచారం. డక్కిలి నుండి నెల్లూరు వెళ్తున్న కారు డ్రైవర్ మద్యం సేవించి వేగంగా ఎదురుగా వస్తున్న కారును ఢీకొనడతోనే ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అందరితో కలుపుగోలుగా, స్నేహంగా ఉండే బాలు మృతి చెందడంతో అయ్యప్ప నగర్‌లో విషాద ఛాయలుముకున్నాయి.

విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి

సైదాపురం, ఆగష్టు 15, ప్రభాతవార్త : సర్క్యూలర్ 12,14 రద్దు చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల ఆధ్వర్యంలో ఆగష్టు 19వ తేదీన విజయవాడలో జరగబోయే మహాధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయు జిల్లా గౌరవఅధ్యక్షుడు డీపీ పోలయ్య తెలిపారు. సైదాపురంలోని కార్యాల యంలో ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్దిలో కీలక పాత్ర పోషిస్తున్న భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రంలో 35 లక్షల కుటుంబాల వారు సుమారుగా 40 రకాల వృత్తులలో పని చేస్తూ భవన నిర్మాణ నమ్ముకుని జీవిస్తున్నారని గడిచిన ఆరు సంవత్సరాలుగా ఉపాధి కోల్పోయి కార్మికులు దుర్భర జీవితం గడుపుతున్నారని తెలిపారు. సర్క్యూలర్ 12,14ను రద్దు చేసి సంక్షేమ బోర్డును యధావిధిగా అమలు చేయాలని అయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెంగలరావు, నవకోటి, అనిల్, వెంకటరమణయ్య, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండాను ఎగుర వేసిన పిఆర్‌డిఇ శ్రీనివాసులురెడ్డి

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని స్పెషల్ పంచాయితీ రాజ్ కార్యాల యంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .పిఆర్ డిఇ తుమ్మల శ్రీనివాసులురెడ్డి మువ్వన్నెల జెండా ను ఎగుర వేశారు .ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వందే మాతరం గీతం ఆలపించారు. అనంతరం శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు నేటి విద్యార్థులు రేపటి బావిభారత పౌరులు ప్రతి విద్యార్థి దేశనాయకులు,వారు చేసిన త్యాగల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో స్పెషల్ పంచాయితీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయం 4 పరిధిలో ఘనంగా స్వాతంత్ర్య దినత్సోవ వేడుకలు

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని సచివాయం 4లో వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్, 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలా బేగం, 6 వవార్డు కౌన్సిలర్ రహమత్‌బాషా, 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండాను ఎగువేసి వందెమాతర గీతం ఆలపించారు. ఈసందర్భంగా నాయకులు ఒక్కసారి దేశనాయకులను మననం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మైనార్టీనాయకులు ఫఠాన్ మహభూభాషా, సర్దార్,అక్తర్, షబ్బీర్,కాలేషా, కబీర్, షపీ,రఫీ, సుభానీ తదితరులు పాల్గొన్నారు. మిఠాయిలు పంచిపెట్టారు.

ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త : ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు , ఎంపిడిఒ నారాయణరెడ్డి , ఎగురవేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతు ఎందరో మహనీ యుల త్యాగఫలమే మన స్వేచ్చావా యువులు అని అన్నారు.నాటి వీరుల త్యాగాలం స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరుదేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కార్యాలయం సిబ్బంది ,పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.బుచ్చిరెడ్డిపాళెం తహసిల్దారు కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా దేశనాయకులను ఒక్కసారి మననం చేసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు స్వాతంత్రం వచ్చి మనం 79 సంవత్సరాల నుండి స్వేచ్చావాయువులు పీలుస్తున్నామని అన్నారు.ఎందరో మహనీయుల త్యాగఫలమే ఈ స్వాతంత్రం అని కొనియాడారు .

పోలీస్‌స్టేషన్‌లో

బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో సిఐ శ్రీనివాసులురెడ్డి జెండావందనం ఎగురవేశారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోదులు వారి త్యాగాల గురించి మననం చేసుకున్నారు.ఈ దేశాభివృద్ధికోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈకార ్యక్రమంలో ఎస్ సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణపట్నం సొసైటీ అధ్యక్షుడిగా పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి

ముత్తుకూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త : ముత్తుకూరు మండలం కృష్ణపట్నం పీఏసీఎస్ చైర్మన్ గా పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, డైరెక్టర్లుగా గోనువల్లి నారాయణ(బీజేపీ), గూడలి మధుసూదన్ రావు నిమాయమించారు. శుక్రవారం నూతన పాలకవర్గాన్ని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సంద్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు సోమిరెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, కృష్ణపట్నం సీనియర్ నాయకులు రాగల శివకృష్ణ, కృష్ణపట్నం దేవస్థానం చైర్మన్ మామిడాల శ్రీనివాసులు, పల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, దండు శ్రీనివాసులు, సుంకర శ్రీనివాసులు, కొత్తపల్లి రమేష్ శర్మ, వివిధ గ్రామాల టిడిపి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పేద ప్రజలకు పెంచలయ్య అందించే సేవలు సంతోషం - తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి

కొడవలూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త : పేదవాలను పాటించుకొని అభివృద్ధి సేవ కార్యక్రమాలను చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని స్థానిక తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజేకే దళిత బహుజన వేదిక వ్యవస్థాపకులు కప్పల పెంచలయ్య పేదవాళ్ల కోసం అందించే సేవలను ఎంతో విశేషకరమన్నారు. ఈ రోజుల్లో తల్లిదండ్రులను ప్రేమించేవారు తక్కువ బ్రతుకున్నప్పుడు చేయలేని వారు పెంచలయ్య తాను తల్లి చనిపోయి 17 సంవత్సరాలు అవుతున్న కూడా ఆమె ఇచ్చిన జననం మరువలేనిది కాబట్టి ఆయన తన తల్లి స్ఫూర్తిదాయంతో జ్ఞాపకార్థ వేడుకలు, ప్రజలకు సేవ కార్యక్రమాలు చేయడం అభినందమని కొనియాడారు. అనంతరం ఎంపీడీవో సుబ్బారావు మాట్లాడుతూ ఈ రోజుల్లో తల్లిని గుర్తించుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేవాళ్లు చాలా తక్కువ తల్లిదండ్రులు వృద్ధులుగా మారి బరువైతే వారిని తీసుకువెళ్లి అనాధ ఆశ్రమాలకు చేర్చే పరిస్థితి ఉన్న ఈ రోజుల్లో పెంచలయ్య తల్లిని గౌరవిస్తూ ఇనెళ్ళు ఆమె జ్ఞాపకాలను మరువలేక అన్నదానం వలసేవ కార్యక్రమాలు చేయడం సంతోషకరమైన విషయం అని ఆయన తెలియజేశారు. అనంతరం తాసిల్దార్‌కు, ఎంపీడీవోకు ఘన సన్మానం చేశారు. దుప్పట్లో పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ స్ఫూర్తి రెడ్డి చేతుల మీదుగా పేద ప్రజలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి మాలాద్రి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సంగమేశ్వరుని సన్నిధిలో కుంకు పూజ

సంగం ఆగష్టు 15 ప్రభాతవార్త : సంగం శివాలయంలో అత్యంత వైభవంగా కుంకు మపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు.అనంతరం పెన్నాదికి వరకు ఊరేగి ంపుగా వెళ్ళి కుంకుమను పెన్నానదిలో నిమజ్జనం చేశారు.మహిళలు పెద్దఎత్తున పాల్గొని కుంకుమ పూజలు నిర్వహి ంచారు. పూజా కార్యక్రమాలు అనంతరం సామూ హికంగా కుంకుమను నదిలో నిమజ్జనం చేశారు. ఏటా శ్రావణ మాస ంలో సంగం శివాలయంలో చేయడం ఆనవాయితీ.

రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజికి సిద్దీపురం విద్యార్థి ఎంపిక

సంగం ఆగష్టు 15 ప్రభాతవార్త : రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేట్ (ఆర్ఐఎంసి) డెహ్రాడూన్‌కి సిద్దిపురం విద్యార్థి ఎంపిక కావడంతో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా సిద్దీపురం గ్రామంలో తెలుగుదేశం నాయకులు నీటి సంఘం అద్యక్షులు సూరా శ్రీనివాసులురెడ్డి, గ్రామ సర్పంచ్ బి ప్రసూనమ్మ , పంచాయితీ సెక్రటరీ శ్రీనివాసులురెడ్డిని ఆవిద్యార్థిని ఘనంగా సన్మానించారు.1-12-2024 వ తేదిన జరిగిన జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేటాయించబడిన ఒక్కగాను ఒక్క సీటును దేగ మనోహర్‌రెడ్డి కుమారుడు దేగాచంద్రిల్‌రెడ్డి కైవశం చేసుకున్నారు. ఈ మేరకు ఆర్ఎంసి తరపున 19-8-2025 వ తేది ఆర్ఒఎంసిలో అడ్మిషన్ కొరకు రమ్మని ఉత్తర్వులు అందేయి. ఇందులో సెలక్షన్లు గాను గవర్నమెంట్ స్కూల్‌తో పాటు అడిషనల్ గా స్పెషల్ కోచింగ్ హైదరాబాద్‌లోని కెసిసి అద్యాపకులు కొడాలి రాము మరియు జాహ్నవి మేడముల దగ్గర విద్యను అందిపుచ్చుకొని రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు. సచివాలయం సిబ్బంది, దేగా వెంగలరెడ్డి, మెట్టు సుబ్బారెడ్డి, ఇతర గ్రామల పెద్దలు, విద్యార్థులు పాల్గొని అందరు కలిసి చంద్రిల్‌రెడ్డిని సన్మానించి ఆశీస్సులు అందించారు.

ఘనంగా చేజర్లలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

చేజర్ల ఆగష్టు 15 ప్రభాతవార్త : చేజర్ల మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దారు కార్యాలయంలో తహసిల్దారు బి.మురళి నేతృత్వంలో స్వాతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగుర వేసి వందనం స్వీకరించారు.అనంతరం తహసిల్దారు మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదుల త్యాగపలాన్ని వృదాకాకుండా వారి యొక్క ఆశయాలను సాధించాలని అన్నారు.వారిని స్మరించుకుంటు వారు నడిచిన మార్గాన్ని అనుసరించాలని కోరారు.ఈకార్యక్రమంలో తహసిల్దారు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అద్యక్షులు తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి జాతీయ జెండా వందనం స్వీకరించారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఒ అమర్, ఎం విజయలలితా సిబ్బంది పాల్గొన్నారు. చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ జెండాను ఎగుర వేసి వందనం స్వీకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిదులుగా చేజర్ల మండల టిడిపి అద్యక్షులు షేక్ సిరాజుద్దీన్, పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అదిరోహించాలని స్వాతంత్ర సమరయోధుల వారిని స్మరించుకుంటు వారి ఆశయాలతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నాయకులు రావి పెంచలరెడ్డి,రావి లక్ష్మీనరసారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన చేజర్లలలో బిజెపి కార్యాలయంలో బిజెపి మండల అద్యక్షులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి ఆద్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేసి వందనం స్వీకరించారు.ఈకార్యక్రమంలో బిజెపి సినీయర్‌నాయకులు బత్తల కృష్ణయ్య,జగ్గారెడ్డి,ఓర్సు పెంచలయ్య, విజయకుమార్‌రెడ్డి, ప్రేమ్ చందు పాల్గొన్నారు.వావిలేరు గ్రామ సచివాలయంలో గ్రామ సర్పంచ్ గోనుగుంట రాంబాబు జాతీయ జెండాను ఎగుర వేసి జెండా వందనం స్వీకరించారు. లుంబిని ప్రవేటు పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్స వేడుకలు వైభవంగా నిర్వహించారు.పాఠశాలను అంగరంగా వైభవంగా అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది,పాఠశాల కరస్పాండెంట్ బి.రామయ్య జాతీయ జెండాను ఎగుర వేసి వందనం స్వీకరించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిరమేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విల్లుపాడు ప్రభుత్వ పాఠశాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎగుర వేసి వందనం స్వీకరించారు. విద్యార్థులు పలు వేషదారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆదూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి మల్లెల సతీష్‌కు ఉన్నత చదువుల కోసం ఆ పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు సిద్దన యానాదిరెడ్డి మూడో విడత ఆర్థిక సహాయం 10 వేల రూపాయాలు అందజేశారు.మామూడు గ్రామంలో బిజెపి సీనియర్ నాయకుడు కుంకు బాలయ్యనాయుడు వారి గృహంపైన జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటారు.(పభుత్వ,ప్రవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఘనంగా ఏపిఎన్‌జిజిఓస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు

నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 15, ప్రభాతవార్త : 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు అధ్యక్షతన త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు 79వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా స్వాతంత్రం తెచ్చి పెట్టిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం జరిగింది.ఉద్యోగులకు ప్రభుత్వం నుండి రావలసిన రాయతీలను అతి త్వరలోనే ఏపి ఎన్‌జిజిఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ దేగల వెంకట రమణల ఆధ్వర్యంలో సాధించుకొంటామని, అదేవిధంగా ఈ రోజు విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులు గౌరవ పెద్దలు మంత్రి, జిల్లా కలెక్టర్‌ల చేతులమీదుగా అవార్డులు అందుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాదిరాజు రామకృష్ణ, అసోసియేట్ అధ్యక్షులు ఆంజనేయవర్మ ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్కాకుల పెంచలయ్య, కోశాధికారి వి ఏం వి ప్రసాదరెడ్డి, ఉపాధ్యక్షులు కరుణమ్మ, సంయుక్త కార్యదర్శులు రాజేంద్ర ప్రసాద్, కృష్ణకుమార్, నెల్లూరు నగర అధ

ఘనంగా వెంగారెడ్డిపాళెంలో 79వ స్వాతంత్రదినోత్సవ వేడుకలు

సంగం ఆగష్టు 15 ప్రభాతవార్త సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో 79 వ స్వా త ంత్ర దినోత్సవ వేడుకలు ఘంగా నిర్వహించా రు.సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి మువ్వన్నెల జెం డాను ఎగురవేశారు. అనంతరం చిన్నారులు దేశ భక్తి గీతాలు ఆలపించారు.ఈ సందర్భంగా ఆనం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతు ప్రతిఒక్కరు దేశభక్తిని అలవరచుకోవాలని సూచించారు.స్వాతంత్రం కో సం ప్రాణత్యాగం చేసిన త్యాగమూర్తులను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భం గా విద్యార్థులకు మిఠాయిలు పంపిణి చేశా రు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉదయ్‌కుమార్, సిది పురం పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి,స్కూల్ సిబ్బంది రోజా రమణి ,ప్రసాద్, సచివాయం సిబ్బం ది, అంగన్‌వాడీ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలను నేటి తరం గుర్తించాలి

సైదాపురం, ఆగష్టు 15, ప్రభాతవార్త భారతదేశా నికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు ఎందరో మహనీ యులు ప్రాణత్యాగాలు చేశారని, నేటి తరం యు వత గుర్తించి వారి అడుగు జాడల్లో నడవాలని సై దాపురం తహశీల్దార్ ఎం.సుభద్ర సూచించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మువ్వన్నెల జాతీయ జెండాను ఆమె విద్యార్థులు, సిబ్బందితో కలిసి ఎగురవేశారు. విద్యార్థులకు చాక్లెట్‌లు పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రజలందరూ దేశభక్తిని అలవర్చు కోవాలని తెలిపారు.ఆర్ఐ ప్రదీప్ కుమార్, వీఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేటి విద్యార్థులే రేపటి దేశ భవిషత్తుకు సారధులు

- విపిఆర్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

నెల్లూరు రూరల్, ఆగస్టు 15, ప్రభాతవార్త కనుపర్తిపాడులోని విపిఆర్ విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మా ట్లాడు తూ నేటి బాలలే రేపటి భావి భారత అభివృద్ధి సారధులు అన్నారు. ప్రతి విద్యార్థి బాల్యం నుంచే ప్రేమ, దయ, సేవాభావం లాంటి సద్గుణాలు అలవర్చుకోవాలని కోరారు. స్వరాజ్య సాధనలో స్వాతంత్ర్య సమర యోధుల ధైర్య సాహసాలు. త్యాగం ఆదర్శం విద్యార్థినీ, విద్యార్థులకు ప్రేరణ కావాలని సూచిం చా రు. చదువుపై శ్రద్ధాశక్తులు చూపి ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని కోరారు. ఉన్నత లక్ష్యాలు నిర్దేశిం చుకొని భవిషత్తులు ఉన్నత శిఖరాలకు చేరాలని దీవించారు. తల్లి తండ్రులు మరియు గురువుల ఆకాంక్షలు నెరవేర్చే ఉత్తమ భావి భారత పౌరులు కావాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, విద్యార్థులకు ఆశీర్వచనాలు అంద ఁచేశారు. ఈ కార్యక్రమంలో విపిఆర్ విద్య ప్రిన్సిపాల్ శ్రీనివాసులు , సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సైదాపురం, ఆగష్టు 15, ప్రభాతవార్త సైదాపురం మండలంలోని ప్రజాపరిషత్ కార్యాలయం, పో లీసు స్టేషన్, మండల సమాఖ్య కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సొసైటీ, గ్రామ సచి వాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడు కలు శుక్రవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, ఎంపీడీఓ రవీంద్రబాబు ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, మండలస్థాయి సిబ్బంది జాతీయ జెండాను శుక్ర వారం ఎగురవేశారు.ఏపీఎం రాధమ్మ ఆధ్వర్యంలో పొదుపు కార్యాలయంలో వీఓఏలు, పొదుపు మహిళలు జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి

- ఎంపీ వేమిరెడ్డి పిలుపు

- ఘనంగా ఆల్ఫా మెరైన్ లిమిటెడ్ కంపెనీలో స్వాతంత్ర్య దినోత్సవం

విడవలూరు, ఆగస్టు 15, ప్రభాతవార్త యువత దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు పిలుపునిచ్చారు. కొడవలూరు మండలం బొడ్డువారిపాలెంలోని ఆల్ఫా మెరైన్ లిమిటెడ్ కంపెనీలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఆవిష్క రిం చారు. ముందుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి కంపెనీ అధినేత సుధాకర్ యాదవ్ స్వాగతం పలికారు. అ నంతరం కంపెనీ సిబ్బంది మధ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా పి4 కార్యక్రమంలో భాగంగా సుధాకర్ యాదవ్ 6 ట్రస్టులకు 25 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎంపీ చేతులమీదుగా అందించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మా ట్లాడుతూ యు వతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న సుధాకర్‌ను ఆయన ప్రశంసించారు. సుధాకర్ స్ఫూర్తితో మ రింత మంది కంపెనీలు ఏర్పాటు చేయాలని కోరారు. పీ4 కార్యక్రమం కింద సహాయ కార్యక్ర మాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. యువత దేశాభివృద్ధిలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన వీబీఆర్

నెల్లూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త -వైద్యం భారత 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పుర స్కరించుకుని నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. స్థానిక నారాయణ మెడికల్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నేటి యువత దేశం కోసం పాటుప డాలన్నారు. స్వా తంత్ర్యం కోసం పోరాడిన ఎంతో మంది సమరయోధుల ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని వేమిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా ముందుకు సాగాలన్నారు. పలువురు టీడీపీ నేతలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పొదలకూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఏర్పాటు చేసిన ఉచిత బస్సుల పథకానికి పొదలకూరు పంచాయతీ బస్టాండ్ లో శుక్రవారం సాయంత్రం సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రారంభోత్సవం జరిపారు. తొలుత కేక్ కట్ చేసి ఈ బస్సులను ఆయన ప్రారంభించారు. నెల్లూరు, సోమశిల, కలువాయి వెళ్లే బస్సులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 11,449 బస్సులు ఉంటే అందులో 8,458 బస్సులను మహిళలకు ఉచిత బస్సులుగా ఏర్పాటు చేశామన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్రెస్ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చునని పేర్కొన్నారు. ఇందుకు గాను నెలకు 162 కోట్ల రూపాయలు ఖర్చవుతుందన్నారు. కర్ణాటక రాష్ట్రంలో ఉచిత బస్సుల వల్ల 12 వేల కోట్ల భారం పడిందని తెలిపారు. అక్కచెల్లెమ్మలు,సచివాలయ ఉద్యోగులు బస్సుల్లో ఫ్రీగా ప్ర యా ణించవచ్చునని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంట్లో ఇద్దరు ముగ్గురు బిడ్డలు ఉన్నా తల్లికి వందనం అందించారని పేర్కొన్నారు.పొదుపు గ్రూపులను ప్రోత్సహించింది చంద్రబాబు నాయుడు అని, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు తమ ప్రభుత్వం అందిస్తుందన్నారు. టిడిపి అధ్యక్షులు తలచీరు మస్తా న్‌బాబు, పట్టణఅధ్యక్షులు మల్లికార్జున్ నాయుడు,ఆదాల సుగుణమ్మ, నెల్లూరు ఆర్టీసీ సీఎంఏ శ్రీని వాసరెడ్డి, ఎస్ టి ఏ వెంకటేశ్వర్లు, ఆర్టీసీ సిబ్బంది, అధికారులు, టిడిపి నాయకులు ,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

సోమశిల నీటిమట్టం

అనంతసాగరం, ఆగస్టు 15, ప్రభాతవార్త : సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం సాయంత్రానికి30150క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో45.501టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50,ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 95.386మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

న్యూలిటిల్ ఫ్లవర్‌లో అలరించిన నృత్య రూపకాలు

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : కోవూరులోని కోన మ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్ల వర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వే డుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ మన దేశం కోసం ఎంతో మంది నాయకులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారన్నారు. ఈ రోజు మన మందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే వారి త్యాగఫలమే అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి దేశభక్తి కలిగి దేశానికి సేవ చేయాలనే ఆశయం ఉండాలన్నారు. ఇంకా ఈ కార్యక్ర మంలో డైరెక్టర్ వై. అనిత, ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ మధుబాబు, ప్రధానోపాధ్యాయులు జి. కోటయ్య, ఇన్‌చార్జి విజయలు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ లైఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరింపజేశాయి.

ఉత్తమ ప్రతిభకు రాష్ట్ర స్థాయి ప్రోత్సాహం

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : కోవూరులోని ట్రా న్స్‌కో డివిజన్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె. రమేష్ చౌదరి ఏపీఎస్పీ డీసీఎల్ 9 జిల్లాల పరిధిలో గ్రా మీణ ప్రాంతాల్లో ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఎక్కువ మంది లబ్ధిదారులను భాగస్వాములను చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయనను తిరుపతిలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ కె. సంతోషరావు మెమెంటో , ప్రశంసాపత్రంతో ఘనంగా సత్కరించి ఎ న్మానం చేశారు. ఇటీవల పీఎం సూర్యఘర్ పథకం వచ్చినప్పటి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో ఈ పథకంపై మరింత అవగాహన కల్పించి వారు ఈ పథకంలో భాగస్వాములు అయ్యేలా రమేష్ చౌదరి చూ పిన చొరవ , నేర్పు వలన ఏపీఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారుల ప్రశంసలు పొందారు. ఇదే స్ఫూర్తిని నిరం తరం కొనసాగించాలని రమేష్ చౌదరికి అధికారులు సూచించారు.

మంత్రి ప్రశంసలు పొందిన పీఆర్ఎన్ విద్యార్థులు

కోవూరు, ఆగష్టు 15, ప్రభాతవార్త : నెల్లూరు లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వా తంత్ర్య దినోత్సవం సందర్భంగా కోవూ రులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరి షత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రద ర్శించిన నృత్య రూపకం ప్రతి ఒక్కరినీ అల రించింది. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ విద్యార్థులను అభినందించి వారికి షీల్డును బహూకరిం చారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని విద్యార్థులకు ప్రోత్స హించారు. ఈ కార్యక్రమంలో డీఈవో బాలాజీరావు, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి, ఉపాధ్యాయులు గీతామాధురి, శ్రీలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు పి. సులోచన, తదితరులు ఉన్నారు.

ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలం స్వాతంత్ర్యదినోత్సవం

కావలి, ఆగస్టు 15, ప్రభాతవార్త : ఎందరో స్వాతంత్ర్య సమరయోదుల త్యాగఫలితమే భారతదేశానికి స్వా తంత్ర్యం తెచ్చిపెట్టిందని ఈవిషయాన్ని భావితరాలకు తెలియజేయా ల్సిన భాద్యత మనందరిపై వుందని కావలి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రేస్‌పార్టి ఇన్‌చార్జ్,మాజి శాసన స భ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు.79వ స్వాతంత్ర్యదినోత్స వ సం దర్భంగ కావలి పట్టణం లోని రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి క్యాంపు కార్యాలయంనందు శుక్రవారం జాతీయజండాను ఆవిష్కరణచేసి జెండావందనం చేసి కావలి నియోజకవర్గ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్స వ శుభాకాంక్షలు తెలియజేసి మాట్లా డారు.ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగంచేసి స్వాతంత్ర్యం తీసుకువస్తే ఈరోజు భారత దేశం లో ప్రస్తుత రాజకీయ పరిస్థితులుచూస్తుంటే ఆస్వాతంత్ర్యం కనుమరుగయ్యే స్థితి వచ్చిందని తెలిపా రు. ఎన్నికలు ఎక్కడకూడ సజావుగ జరిగేపరిస్థితిలేదని ఓటుహక్కుకూడ సరిగా వినియోగించుకొనే వెసులుబాటు ఆంధ్రప్రదేశ్‌లో లేకుండాపోయిందన్నారు.స్వాతంత్ర్యదినోత్స వానికి ఒక్క రోజుముందు కడపలో జరిగిన జటాపిటిసి ఎన్నికలు జరిగినతీరు చూస్తుంటే ఎంత అప్రజాస్వామికంగ జరిగా యో ప్రజలందరు గమనిస్తు న్నారన్నారు.పు లివెందుల,ఒంటిమిట్టలో జరిగిన ఎలక్షన్‌రిజల్ట్‌నుచూసి కూట మినాయకులు రెచ్చిపో తున్నారని ఇదేవిదమైన రిజల్ట్ 2029లో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెచ్చుకొని చూపించాలని సవాల్ విసిరారు.పులివెందుల్లో జరిగిన జటాపిటి ఎన్నికల్లో రిగ్గింగుకుపాల్పడి గెలిచిన గెలుపు గెలు పుకాదన్నారు.ఈకూటమి ప్రభుత్వం ఏర్పడినతర్వాత కావలి నియోజకవర్గంలో ఏవిందంగ అన్యా యాలు,అక్రమాలు,దోపిడీలు జరుగుతున్నాయో ప్రజలందరు గమనిస్తున్నారని మీరు అభివృద్ధిచేస్తే సహక రిస్తామని అంతేకాని భయపెట్టి, అక్రమకేసులుపెట్టి భయపెట్టాలనిచూస్తే రాబోవురోజుల్లో ప్రజలు తగినగున పాటం చెబుతారని తెలిపారు.వైసిపి నాయకులు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

నెల్లూరు నగరపాలక సంస్థ శకటానికి ద్వితీయ బహుమతి

నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 15, ప్ర భాతవార్త : 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లాకు చెందిన వివిధ ప్రభుత్వ విభాగాల శకటాలను శుక్రవారం ప్రదర్శిం చారు. అందులో నెల్లూరు నగరపాలక సం స్థకు సంబంధించిన శకటానికి ద్వితీయ స్థా నం లభించింది. అందుకుగాను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారా యణ చేతుల మీదుగా నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ జ్ఞాపికను అందుకున్నారు. అదేవిధంగా నెల్లూరు నగరపాలక సంస్థలో తమ విధులలో అంకితభావం ప్రదర్శించినందుకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్ ల నుంచి ప్రశంసా పత్రములు అందుకున్నందుకు కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులు సుధేష్ణ, రామ నిర్మల, కిరణ్, రమేష్ బా బులను నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

ఎంతో మంది త్యాగమూర్తుల త్యాగఫలమే మనకు స్వాతంత్ర్యం :ఎమ్మెల్యే

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త ఎంతో మంది త్యాగమూర్తుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛావాయువులని కోవూరు శాసనస భ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కొనియా డారు. డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘ నంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా మొదట ఆమె జెండా వందనం చేశారు. విద్యార్థులందరు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఆమె మాట్లాడుతు స్వాతంత్ర సమరయోదు బుచ్చిరెడ్డిపాళెం ప్రాంతవాసులు బెజవాడ గోపాల్‌రెడ్డి,పొనకా కనకమ్మ లాంటి మహనీయుల్ని మనం మన నం చేసుకోవాలని సూచించారు. దేశం అభివృద్ధి చెందాలి అంటే నేటి తరము వల్లనే అవుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ మేకిన్ ఇండియా, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2047 విజనతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ ముందుకు వెళుతున్నారని అన్నారు. విద్యావ్యవస్థలో అద్భుతమైన సంస్కరణలు తీసుకొని వస్తున్నారని ఆమె కొనియాడారు. ఈకార్యక్రమంలో భాగంగా కోవూరు నియోజకర్గంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రదర్శనతో అలరిం చారు. విద్యార్థినులు దేశభక్తి గీతాలు ఆలపించారు. భరతనాట్యం చేశారు.ఏకపాత్రాభినం చేశారు. విద్యా ర్థులు మార్చిపాస్టు చేసి ఎమ్మెల్యేకి గౌరవ వందనం చేశారు.'సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ కనబరచిన విద్యార్థిని, విద్యార్థులకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతులు మీదుగా మెమెంటోలు అందజేశారు. అ లాగే బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలో ఉత్తమ పనితీరు కనబరిచిన ఇంజనీ రింగ్,శానిటేషన్,మెప్మా, వాటర్ వర్క్స్ సిబ్బందికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ,కమీషనర్ బాలకృష్ణ ప్రతిభా పురస్కారాలు అందజేశారు.

ఈకార్యక్రమంలో నాయకుల వనితీరు అద్భుతం కళ్యాణ్‌రెడ్డి,కమలాకర్‌రెడ్డి,టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీని వాసులు, మోర్ల మురళీ, ఎంఇఒ దిలీప్‌కుమార్, ఎంఇఒ-2 రత్నం గత రెండు రోజులుగా పూర్తి స్థాయిలో వ్యూహాత్మకంగా కష్టపడి ప్రోగ్రామ్ విజయవంతం అయ్యేందుకు పూర్తి స్థాయిలో కృషి చేశారని చెప్పవచ్చు. కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు , తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ నారాయణరెడ్డి,సిఐ శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ సంతోషీరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ పఠాన్ నస్రీన్,యరటపల్లి శివకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, వింజం రామానాయుడు, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి,జూగుంట కళ్యాణ్, కోటంరెడ్డి లలితారెడ్డి, శ్రీదేవి, అందె ప్రత్యూషా, మైనార్టీ నాయకులు ఫర్వినా, కౌన్సిల్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, మినగల్లు సర్పంచ్ బొర్రు పూజిత, కోవూరు నియో జకవర్గంలోని అన్ని మండలాల ఎంఇఒలు, పాల్గొన్నారు. పిఐటి భీమతాటి వెంకటరమణయ్య, తదితరులు ఎప్పటికప్పుడు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

విద్యా, వైద్య మౌళిక సదుపాయాలుపోర్ట్ పెద్ద పీట

- పోర్ట్ సీఈఓ వెల్లడి

ముత్తుకూరు, ఆగస్టు 15, ప్రభాత వార్త అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సమీప గ్రామాల్లో విద్య, వైద్య ఆరోగ్యం, మహిళా సాధికార తోపాటు సమాజ అభివృద్ధి, మౌ ళిక సదుపాయాలు కల్పన రంగా లలో పోర్ట్ కృషి చేస్తుందని ఆదాని కృష్ణపట్నం పోర్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ తెలిపారు. శుక్రవారం కృష్ణపట్నం ఓడరేవులో 79వ స్వాతంత్ర్య దినోత్స వ వేడుకల్లో ఆయన జాతీయ జెండానుఎగురవేసి వందనం చేశారు. అనంతరం సిఇఒ మాట్లాడుతూ, ఓడరేవు స్థానిక సమాజాన్ని శక్తివంతం చేస్తోందని, ఎందుకంటే స్థానికులు తమ బలానికి మూలం అని అన్నారు. వారి కృషి అంకితభావం కారణంగా పోర్టు బాగా పనిచేస్తోందని తెల్పా రు. అదే సమయంలో నిజాయతీ నైతిక విలువలతో పనిచేయడం కూడా అవసరమని ఆయన అన్నారు. దీనికి తోడు, అదానీ కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ తన సామాజిక విభాగం అదానీ ఫౌండేషన్ ద్వారా వివిధ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఎస్పిఎస్ఆర్ నెల్లూరు జిల్లాలో ఆర్ఓ ప్లాంట్ల ద్వారా త్రాగునీటి సరఫరా కోసం 2 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే కిండర్ గార్టెన్ నుండి ఇంటర్మీడియట్ వరకు 1000 మంది విద్యార్థులతో ముత్తుకూరులోని అదానీ విద్యా మందిర్ ద్వారా ఉచిత విద్యను అందించడంతో పాటు ఆహారం, అధ్యయన సామగ్రి పాఠశాల వస్తు సామగ్రి ఉచితంగా అందచేస్తున్నారు. ముత్తుకూరులో 20 కోట్ల రూపాయలతో అత్యాధునిక జూనియర్ కళాశాల భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన. పి4 కార్యక్రమం ద్వారా ముత్తుకూరును మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతామని సీఈఓ వెల్లడించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమాలు దేశభక్తి గేయాలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం సిఈఓ పోర్ట్ భద్రతా సిబ్బందికి అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం కార్యక్రమంలో భాగంగా సీఈవో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సతీమణి చాందిని పటేల్, ఆయన తల్లి జవెర్‌బెన్ పటేల్, కుమారుడు యశ్ పటేల్‌తో పాటు ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

అట్టహాసంగా వవ్వేరు బ్యాంకు, బుచ్చి బ్యాంకు, దామరమడుగు బ్యాంకుల త్రిసభ్య కమిటీ చైర్మన్ల ప్రమాణస్వీకారం

బుచ్చి ఆగష్టు 15 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం మండలంలోని వవ్వేరు బ్యాం కు, బుచ్చిరూరల్ బ్యాం కు,దామరమడుగు బ్యాంకు త్రిసభ్య కమిటీ చైర్మన్లు, డైరక్టర్ల ప్రమాణస్వీకారం కోవూరు శాసనసభ్య రా లు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,జిల్లా బిజెపి అ ధ్యక్షులు సీపాపంశీదర్‌రెడ్డి సమక్షంలో కెఎ ల్ ఆర్ కళ్యాణ మండపంలో జరిగింది. వ వ్వేరుబ్యాంకు త్రిసభ్య కమిటి చైర్మన్‌గా దొ డ్ల విజయలక్ష్మీ, డైరక్టర్లుగా మద్దిసాని మా ల్యాద్రి, కోవూరు పద్మ ప్రమాణస్వీకారం చే శారు.అలాగేబుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాం కు చైర్మన్‌గా ఏటూరు శివరామకృష్ణారెడ్డి, డైరక్టర్లుగా మాచవరం శ్రీనివాసులు, కోసం క్రిష్ణయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే దామరమడుగు బ్యాంకు త్రిసభ్య కమిటి చైర్మన్‌గా రెన్నగెట్టె సిద్దారెడ్డి, డైరక్టర్లుగా సింగిరి రాఘవేంద్రరావు, గంగవరపు లక్ష్మయ్య ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు బుచ్చి,వవ్వేరు బ్యాంకు రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండడం అభినందనీయమని అన్నారు. త్రిసభ్య కమిటిలు బ్యాంకు అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు. వవ్వేరు బ్యాంకు పెద్దలు దొడ్ల లక్ష్మీనరసారెడ్డి స్థాపించారని ఆయన మ ఁమరాలు చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. నేడు మరలా దొడ్ల వారి కుటుంబంలో బ్యాంకు చైర్మన్‌గా దొడ్ల విజయలక్ష్మీని నియ మించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ మూడు బ్యాంకుల అబి.వృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె హామి ఇచ్చారు. అనంతరం బిజెపి జిల్లా అద్యక్షులు వంశీదర్‌రెడ్డి మాట్లాడుతు రైతులకు కో ఆపరేటివ్ బ్యాంకులు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. ఈ మూడు బ్యాంకులు మరింత అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అభిమానులు వారికి శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్ర జామురళీ, హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి ,నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా సహ కార శాఖ అధికారి గురప్ప, జిల్లా సహ కార ఆడిట్ అధికారి తిరిపాల్‌రెడ్డి, కమలాకర్‌రెడ్డి,వవ్వేరు బ్యాంకు సిఇఒ మన్నారపు శ్రీనివాస